శ్రీధర్‌ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఎల్‌బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు లింగోజిగూడ డివిజన్ వాస్తవ్యులు పార్శపు శ్రీధర్ మాతృమూర్తి పార్శపు యశోద ఈనెల 6వ తేదీన మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆ సమయంలో అనారోగ్యం కారణంగా హాజరు కాలేకపోయారు. కాగా, శనివారం లింగోజిగూడలోని పార్శపు శ్రీధర్ స్వగృహానికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చిత్తలూరి వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు వరప్ర సాద్ రెడ్డి, మధుసాగర్, తిలక్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేశ్ ఠాకూర్, సంక నరేశ్ గుప్తా, ఆశిశ్, చిత్రం సాయి, రాంబాబు, కొండల్, యశ్వంత్‌కుమార్, ఆనంద్‌రాజు తదితరులు పాల్గొన్నారు. – ఎల్బీనగర్, ఫిబ్రవరి 22

నియోజకవర్గం అభివృద్ధిలో రాజీ లేదు

సాహెబ్‌నగర్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తదితరులు

వనస్థలిపురం, ఫిబ్రవరి 22: ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో రాజీలేదని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం సాహెబ్‌నగర్‌లో రూ.25లక్షలతో చేపడుతున్న డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..కొంతకాలంగా తాను అనారోగ్యంతో బాధపడుతున్నా అభివృద్ధిలో మాత్రం జాప్యం జరగనివ్వలేదన్నారు. 118 జీవో విషయంలో ఎలాంటి అపోహలు వద్దన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, సుమన్‌గౌడ్, అనిల్ చౌదరి, మాధవరం నర్సింహారావు, సతీశ్‌గౌడ్, గడ్డం మల్లేశ్ గౌడ్, శివశంకర్, జగ్‌మోహన్, భిక్షపతి పాల్గొన్నారు.

వంగ మధు ప్రొటోకాల్ తెలుసుకో..



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

చంపాపేట, ఫిబ్రవరి 22: ఖబర్దార్‌కార్పొరేటర్‌వంగ మధుసూదన్‌రెడ్డి ప్రొటోకాల్ తెలుసుకో అని బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్ అన్నారు. ఇటీవల చంపాపేట డివిజన్ పరిధిలోని పలు కాలనీల అభివృద్ధికి మంజూరైన నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులు ప్రారంభ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ పాటించకుండా స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డికి సమాచారం ఇవ్వకుండా చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి పనులు ప్రారంభించడాన్ని ఖండిస్తూ శనివారం బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్‌లోని ఓ హోటల్లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎల్బీనగర్ యూత్ అధ్యక్షుడు రవిముదిరాజ్, రాజ్‌కుమార్‌రెడ్డి, సదానందరెడ్డి మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని 11 డివిజన్ల అభివృద్ధికి ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి వేలాది కోట్లు మంజూర్ చేయించి అన్ని డివిజన్లలో ప్రొటోకాల్ పాటించి అభివృద్ధి పనులు ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత గోగిరెడ్డి అంజిరెడ్డి, డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, మహిళా వింగ్ అధ్యక్షురాలు శాగ రోజారెడ్డి, నాయకులు చేగోని మల్లేశ్ గౌడ్, రమాదేవి, వసంతరెడ్డి, కొత్తపేట ప్రభాకర్, ఆనగొంది జంగయ్య, గోగు శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

యునాని కేంద్రాలపై దాడులు

పహాడి షరీఫ్, ఫిబ్రవరి 22: నగర శివారు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఆయుష్ కేంద్రాలపై ఆయుష్ అధికారులు దాడులు నిర్వహించారు. జలపల్లి, పహాడిషరీఫ్ ప్రాంతంలో అధికారికంగా కొనసాగుతున్న అత్తల్లాహ్ ఆయుర్వేదిక్ ప్రైవేట్ లిమిటెడ్‌పై రైడ్ అనుమతులు లేకుండా కొనసాగుతున్న విషయాన్ని రుడి చేసుకుని అధికారులు సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా వైద్యం చేస్తున్నారని, వైద్యశాలను కొనసాగించడానికి ఎలాంటి అనుమతులు లేవని అధికారులు తెలిపారు. చికిత్స కొనసాగిస్తూ అధిక మొత్తాలను వసూళ్లు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, అనుమతులు లేకుండా చికిత్సలు చేస్తున్న హీదాయతుల్లాపై కేసు నమోదు చేసి డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ 1940, డ్రగ్స్ మేజిక్ రెమెడీస్ యాక్ట్ 1954 ప్రకారం కేసులు నమోదు చేశామని అధికారులు వెల్లడించారు. అనుమతులు లేకుండా చికిత్సలు కొనసాగిస్తున్న వ్యక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. తెలంగాణ వ్యాప్తంగా 400పైగా యునాని సంస్థలు ఉన్నాయని అధికారులు తెలిపారు. ప్రభుత్వం గుర్తించిన కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ దాడుల్లో డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ ఆయుర్వేద డాక్టర్ పృథ్వీరాజ్, అనుదీప్, సుకేశ్ రత్నా జూనియర్ అసిస్టెంట్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఫౌండేషన్ చేయూత

నిరుపేద కుటుంబంలో జరుగుతున్న ఓ వివాహానికి ఉప్పల్ ఫౌండేషన్ చేయూతనిచ్చింది. ఉప్పల్, బీరప్ప గడ్డకు చెందిన శ్రీవాణి వివాహం ఇటీవల నిశ్చయమైంది. శ్రీవాణి కుటుంబ ఆర్థిక పరిస్థితిపై కొందరు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల్ శ్రీనివాస్ గుప్త దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన నాగోల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శనివారం ఉప్పల ఫౌండేషన్ ద్వారా శ్రీవాణికి పుస్తె, మట్టెలు, చీర, గాజులను అందజేశారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘుపతి రెడ్డి, నాయకులు శ్యామ్ పాల్గొన్నారు. – మన్సూరాబాద్, ఫిబ్రవరి 22

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- అసంపూర్తిగా ఉన్న శ్మశాన వాటిక పనులు పూర్తి చేయండి
- సంయుక్త మార్కెట్ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలి
- ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి

తుక్కుగూడ మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 22: పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి అధికారుల ను ఆదేశించారు. తుక్కుగూడ మున్సిపాలిటీ అధికారులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న స్మశాన వాటిక పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. తుక్కుగూడ వరకు రోడ్డు విస్తరణ చేయవలసి ఉందన్నారు. కొంతమేరకు పనులు అయిన ఇంకా పూర్తి చేయవలసి ఉందన్నారు. శ్రీశైలం హైవే రోడ్డుపై పుష్పవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయిస్తామన్నారు. అందుకు మూడు కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. సంయుక్త మార్కెటు పనులను త్వరగా పూర్తి చేయవలసి ఉందన్నారు. స్ట్రీట్ వెండర్స్ కు అవకాశం కల్పించవలసిన అవసరం ఉందన్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు జరుగుతున్న పనులన్నీ కూడా సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ముఖ్యంగా రాబోయేది వేసవికాలం అని మున్సిపాలిటీలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. కొత్తగా వెలుస్తున్న విల్లాసు, కాలనీలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉందన్నారు. రానున్న రోజులలో తుక్కుగూడ మెయిన్ సెంటర్ గా మారబోతుందన్నారు. అందుకు అనుగుణంగానే ట్రాఫిక్ సమస్య రాకుండా రోడ్ల విస్తరణ చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ప్రధాన సమస్యలపై అధికారులు దృష్టి సారించవలసిన అవసరం ఉందన్నారు. చేయవలసిన పనులు, టెండర్ వేయవలసినవి పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వాణి రెడ్డి, మేనేజర్ పర్వతాలు, ఆర్ఐ మల్లేష్‌మరి ఇతర మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు అందజేత

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని తుక్కు గూడ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే పి సబితా ఇంద్రారెడ్డి

శివగంగా దేవాలయ బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న శివగంగ రాజరాజేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని దేవాలయ కమిటీ సభ్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆహ్వానపత్రిక అందజేశారు.మాజీ సర్పంచ్ ఆనందం, మాజీ చైర్మన్ సుధీర్ గౌడ్, నవీన్, కురుమ సంఘం మండల అధ్యక్షులు పోల్కం బాలయ్య, కాడేమోని ప్రభాకర్, సంజయ్, కృష్ణ,యాత్ అధ్యక్షులు దయ్యాల శ్రీను ఉన్నారు

పనులను తనిఖీ చేసిన కేంద్ర బృందం

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కేంద్ర బృందం సభ్యులు

కందుకూరు, ఫిబ్రవరి 22: మండలంలోని వివిధ, గ్రామాల్లో కేంద్ర బృందం పర్యటించారు. కామన్ రివ్యూ మిషన్(CRM) టీం కేంద్ర, రాష్ట్ర నిధులతో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల అమలు, పనితీరును శనివారం పరిశీలించారు.రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని తిమ్మాపూర్,రాచలూరు. లేమూర్, గ్రామపంచాయతీలను తనిఖీ చేశారు. తిమ్మాపూర్‌లో రైతు పొలంలోని ఫారంపాండు సందర్శించి అక్కడ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. వారి యొక్క సమస్యలు ఏమైనా ఉన్నాయా? అని అడగడంతో కూలీలు రోజు వారి కూలీ పెంచాలని, పని దినాలు 100 రోజులు కాకుండా పెంచాలని, కూలీలకు గడ్డపార చార్జీలు ఇవ్వాలని, పని పరిమాణం తగ్గించాలని కోరారు. రాచలూరు ,గ్రామపంచాయతీలో పండ్ల తోటల పెంపకం, క్యాటిల్ షెడ్ సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. లేమూరులో పిఎంజిఎస్‌వై నిధులతో నిర్మించిన రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృందం అధికారులు డాక్టర్ ఎన్ సి పాల్, జావిద్, ఇక్బాల్ ఖాన్, వికాస్‌కుమార్, అవిజిత్ దాస్, చంద్ర య్య, రంగారెడ్డి డీఆర్‌డీఓ శ్రీలత, డీపీవో సురేశ్‌కుమార్, హౌసింగ్ ఎస్ఈ భాస్కర్ పీడీ చాంప్ల పంచాయతీరాజ్ డీఈ అనిల్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత, నరేందర్‌రెడ్డి, చరణ్, ఎస్ఎం మురళి, కృష్ణమూర్తి, ఎంపీఓ గీత, పంచాయతీరాజ్ ఏఈ సతీశ్, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, రాచలూరు కార్యదర్శి వెంకట్ రెడ్డి, ఏపీవో రవీందర్ రెడ్డి, ఈసీ సుగుణ, టెక్నికల్ అసిస్టెంట్లు,డి ఆర్ డి ఓ సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం కృషి: మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఆర్.కె పురం, ఫిబ్రవరి 22: కాలనీలా అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ టెలిఫోన్ కాలనీ, శ్రీ రామకృష్ణాపురం, అల్కాపురి, ద్వారకాపురం కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు శనివారం చిలక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో సీసీ కెమెరాలు, సంక్షేమ సంఘం భవనాలు, మహిళా సంఘం భవనాలు, సీనియర్ సిటిజన్స్ బిల్డింగ్స్, రోడ్లు, తదితర మౌలిక సదుపాయాలు, వివిధ సమస్యల పరిష్కారానికి మాజీ ఎమ్మెల్యే కిచెన్ లక్ష్మారెడ్డి ని, టి పి సి సి సభ్యులు దీప భాస్కర్ రెడ్డిని కలిసి వివరించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు.కార్యక్రమంలో కుంచారపు సురేశ్‌కుమార్, యాదవ రెడ్డి, పెదవురా సైదులు, కాలనీవాసులు సంజీవ రెడ్డి, రామారావు, వంశీ, శ్రీనివాస్, విజయ లక్ష్మి, సుబ్బారావు, మధు, కృష్ణయ్య, సైదయ్య, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, అనుపమ గోపాల్, దేవి, మాధవి ఉన్నారు.

లో వోల్టేజ్ సమస్య పరిష్కారం

33/11కే.వీ.ఆటోనగర్ ఉపకేంద్రం, 33/11కేవీ హనుమాన్‌నగర్ ఉపకేంద్రం పరిధిలోని కాలనీలు మన్సూరాబాద్, సెంట్రల్ బ్యాంక్ కాలనీ, సూర్యోదయ కాలనీ, మధురా నగర్, హిమపురి కాలనీ, ఆటోనగర్‌లో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి నూతన ఫీడర్లను ఏర్పాటు చేసినట్లు సరూర్‌నగర్ విద్యుత్ ఎస్ఈ మధుసూదన్ రెడ్డి తెలిపారు. హనుమాన్ నగర్ 33/11 కె.వి ఉప కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 11 కేవీ శివాలయం ఫీడర్ను ప్రారంభించారు. కాలనీవాసులు మధుసూదన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నర్సిరెడ్డి, విద్యుత్ అధికారులు డీలు కే.కే .రామకృష్ణ,తిరుపతయ్య, ఏడీలు మధు కిరణ్, విజయ భాస్కర్, ఏఈలు అఖిల, శంకర్ తదితరులున్నారు.

PUBLIC NOTICE

My client **Sri.Yada Venkanna,**S/o.Sri.Yada Narsaiah, aged about 57 Years, Occupation: Business, R/o: Hno.1-20,Main Road, Pallepahad (v), Narketpally(md), Nalgonda (Dt.) instructed me to issue this caution notice for the knowledge of the General Public as under: "My client Sri.Yada Venkanna entered into Agreement of sale with Sri.Burju Narender who is the owner of the plot".**Schedule of Property:** All that piece and parcel of the Open Land Bearing Plot No.165, admeasuring 352 sq. yards, equlvalnet to 294 Sq.Mtrs., Forming Part of Survey No.57, Under Ward No.8, Block No.C, Situated at F.C.I.Colony, Karmanghat Village, Saroornagar Revenue Mandal, Under GHMC L.B.Nagar Circle, Ranga Reddy Dist. Registration Sub District, L.B. Nagar Ranga Reddy district and bounded by: **North:** Plot No.166, **South:** Plot No.164, **East:** "25" Wide Road, **West:** Plot No.173. The Document is Registered Sale Deed No. 3083/2020, dt.19-02-2020, where the document is registered at the SRO, L.B.Nagar. If any person/ persons having objections, claims and rights over the said plot may send in writing or contact with their objections and with supportive documents below under signed,at their office within 15days of the publication of this notice. Failing which your claims will be waived.
Sd/- **JASHWANTH KUMAR THOTA**
Advocate,Office: 209, Plot No.42, CSR Apartments, HUDA Complex, Kothapet, Saroornagar, Hyderabad - 500035. # 9440113468.

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి

పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న డీసీపీ మధుకర్ స్వామిని సన్మానిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

సైదాబాద్ ఫిబ్రవరి 22: విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసిన ప్పుడే మంచి మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని అంబర్ పేట పోలీస్ శిక్షణ కేంద్రం డీసీపీ మధుకర్‌స్వామి అన్నారు. చంపాపేట లోని మంద యాదవరెడ్డి గార్డెన్‌లో శనివారం జరిగిన యాకుత్‌పురా మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల-2 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతథిగా విచ్చేసి మాట్లాడారు. గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మీరు కూడా పది వార్షిక పరీక్షలు మంచిగా రాసి అత్యధిక మార్కులు సాధించి ఉత్తమ ఫలితాలు పొందాలని ఆకాక్షిస్తూ, విద్యార్థులకు ధైర్యం కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్. జె.వెంకటేశ్వర్లు, కళా శాల కోఆర్డినేటర్ అరుంధతి, పాఠశాల కోఆర్డినేటర్ రవికుమార్, పాఠ శాల ఉపాధ్యాయులు బాలరాజు, లక్ష్మారెడ్డి, వెంకటేశ్, శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

కాలనీవాసుల అవసరాల కోసమే కమ్యూనిటీ హాళ్లు

కమ్యూనిటీహాల్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్‌రెడ్డి తదితరులు

సైదాబాద్, ఫిబ్రవరి 22: ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం జరగాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి అన్నారు. సైదాబాద్ ఎల్‌సీహెచ్ కాలనీలో కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. స్థానిక కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్‌కు కొన్ని సూచనలు చేశామని తెలిపారు. అడ్డుగా ఉన్న కరెంట్ పోల్, తీగలతో ఎవరికి ఇబ్బంది కలగకుండా పక్కకు జరపాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. అనిల్, శశి పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లించి అభివృద్ధికి దోహదపడండి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 22: జీహెచ్ఎంసీ పరిధి హయత్ నగర్ సర్కిల్ కు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను రూ.89.00 కోట్లు టార్గెట్ విధించారు. ఏప్రిల్ 2024 నుంచి ఫిబ్రవరి 25వరకు హయత్‌నగర్ సర్కిల్లో రూ.50.80కోట్లు ఇంటి పన్ను వసూలైందని హయత్‌నగర్ ఉప కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య తెలిపారు. గతేడాది 2023-24 ఫిబ్రవరి నెల వరకు రూ.44.73కోట్లు ఇంటి పన్ను వసూలు చేశారన్నారు. ఈ ఏదాది రూ.6.07 కోట్లు అధికంగా వసూలైందని తెలిపారు. 31.03.2025 వరకు ఇంకా రూ.38.20 కోట్లు ఆస్తి పన్ను వసూలు చేయాల్సి ఉందన్నారు.

కులగణన సర్వేలో లోటుపాట్లు ఉండొద్దు

మేడ్చల్ కలెక్టరేట్/జవహర్‌నగర్, ఫిబ్రవరి 22: సమగ్ర కులగణన సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొని తమ వివరాలను ప్రభుత్వానికి ఇవ్వాలని, అధికారులు కూడా సర్వేను లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి ఆదేశించారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలు, జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో జరుగుతున్న కులగణన సర్వేను శనివారం బాలలక్ష్మి అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఎన్యూమరేటర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ,కులగణన సర్వేలో మిగిలిపోయిన కుటుంబాల వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పించినందున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క కుటుంబం వినియోగిం చుకునేలా సర్వే చేయాలని సూచించారు. ఈనెల 28వరకు నిర్వహించే కులగణన సర్వేను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం లోదమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నాగమణి,జిల్లా బిసి సంక్షేమ అధికారి ఝన్సీ, మున్సిపల్ మేనేజర్లు చంద్రశేఖర్, వెంకటేశం, వివిధ పార్టీల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, ఎన్యుమరేటర్స్,జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధికారి జాన్సీరాణి, కమిషనర్ వసంత, మేనేజర్ నగేష్‌బాబు, నాయకులు మాజీ సర్పంచ్ శంకర్‌గౌడ్, శ్రీకాంత్ యాదవ్, వినయ్‌కుమార్, బీసీ సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నాగారం మున్సిపాలిటీలో సర్వే వివరాలను తెలుకుంటున్న బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి

ఉచిత హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన

మన్సూరాబాద్, ఫిబ్రవరి 22: మనసురాబాద్ డివిజన్ సహారా స్టేట్స్ కాలనీలోని సహారా సీనియర్ సిటిజన్స్ ఫోరం కార్యాలయంలో నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సహారా సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి సుమారు వందమంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా హోమియో మందులను పంపిణీ చేశారు. పది హేను రోజులకు ఒక పర్యాయం శనివారం రోజున.. నెలలో రెండుసార్లు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులు తెలిపారు. ఈఅవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ హోమియో కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ సూరి, డాక్టర్ కృష్ణమూర్తి, కాల నీవాసులు కే వెంకటాద్రి, ఆర్ఎస్ ప్రకాశం, ఎన్ విశ్వ నాథం, రామకృష్ణ, అనంతరెడ్డి, కె శ్యాంప్రసాద్, అను రాధ తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్‌లో కిసాన్ మేళా

సైదాబాద్ ఫిబ్రవరి 22: సంతోశ్‌నగర్ మెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్రం(క్రీడా), కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే) రంగా రెడ్డి జిల్లా ఐసిఆర్ - సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కిసాన్ మేళా ను నిర్వహిస్తున్నట్లు సంతోశ్‌నగర్ మెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్రం (క్రీడా) సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు. హయత్ నగర్ లోని రీసెర్చ్ ఫార్మ్ (హెచ్ఆర్ఎఫ్)లో జరిగే కిసాన్ మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి హాజరై ప్రారంభిస్తారని తెలిపారు. కిసాన్ మేళాలో పత్తి పంట సాగులో పత్తి ఉత్పాదక తను పెంచడానికి ఉత్తమ పద్ధతులపై అవగాహన కల్పించడం జరుగుతుంది. అదే విధంగా పంటల ఉత్పాదకులకు సంబంధించిన ప్రదర్శనలు జోన్ల వారిగా ప్రదర్శన ఉంటాయని తెలిపారు. కిసాన్ మేళాలో మెట్ట వ్యవసాయ పరిశోధన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ వై.జి. ప్రసాద్, నాగపూర్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ ఎన్ మీరా, హైదరాబాద్ (క్రీడా) డైరెక్టర్ వికే సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, కె వి కె కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో నాదర్‌గుల్ జడ్పీహెచ్ఎస్‌కు ప్రథమ బహుమతి

సైన్స్ ఫెయిర్‌లో మొదటి బహుమతి సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 22: బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్‌లో మొదటి బహుమతి సాధించిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు కొడిదేటీ సహస్ర, కె.ప్రభాస్‌లను పాఠశాల అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ జిల్లా లోని, సుమారు 23 ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య జరిగిన పోటీల్లో నాదర్‌గుల్ విద్యార్థులు అత్యుత్తమప్రతిభ కనబరిచారు. 175 సైన్స్ ఎగ్జిబిట్స్‌లో నాదర్‌గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రోడ్డు ప్రమాదాలను అరికట్టే యాటర్న్ రోడ్డు సేఫ్టీ ప్రాజెక్టును తయారు చేశారు. డీఆర్‌డీఓ, ఏఐ సిటీ శాస్త్రవేత్తలు జడ్జిలుగా వ్యవహరించి మొదటి బహుమతి నాదర్‌గుల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రథమ బహుమతి బహూకరించారు. కార్యక్రమంలో యూత్ ఫర్‌సేవ స్వచ్ఛంద సేవా సభ్యులు, నాదర్‌గుల్ హెచ్ఎం సత్తయ్య, సైన్స్ మాస్టారు శ్రీనివాని వాస్,సత్యనారాయణ,బీరప్ప, శ్రీదేవి, గీతాంజలి, అమృత, గీత శ్యామల, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

తుక్కుగూడలో మార్చి 11న సీపీఐ జిల్లాస్థాయి సెమినార్

- బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు పెద్దపీట
- పేదల కడుపు కొడుతున్న కేంద్రప్రభుత్వం

తుక్కుగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 22: పేదల కడుపు కొట్టి బడా పారిశ్రామికవేత్తలకు ప్రధాని మోదీ పెడుతున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ఆరోపించారు.శనివారం తుక్కుగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్ వ్యవసాయ రంగానికి మొండి చేయి చూపిందని పేర్కొన్నారు.వృత్తిదారులను,దళిత గిరిజన శ్రామిక వర్గానికి మొండి చేయి చూపిందని తెలిపారు. సీపీఐ వందేండ్ల శతాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 ఏండ్లు అవుతుందన్నారు. అధికారంలో లేకపోయినా.. పదవులు రాకపోయినా.. నమ్మిన సిద్ధ